10. సంతోషించుఁడి – నీతి – మంతులార సత్య = స్వాంతులారా మీరంద
అత్యంత – సంతోషంబున గానముఁ జేయుడి ॥తన॥

11. జనక తనయ పరిశు – ద్ధాత్మ – కును మహిమము గల్గ = మును పిప్పుడు
నెల్లప్పుడు యుగముగ – ములకును దనరారును గాకామేన్ ॥జనకతనయ॥

– మల్లెల దావీదు

## 338 పాపము మీఁది క్రీస్తుని విజయము

రా – అఠాణ తా–అట

యేసుఁడు రాఁగన్ – జేసిన దోషము = నాశన మాయెన్ ॥యేసుఁడు॥

1. చింతలు పోయెన్ – వింతగ నాకున్ = జెంతకుఁ జేర్పఁగ – సంతస మాయెన్ ॥యేసుఁడు॥
2. సిలువను మోసెన్ – గలువరి మెట్టన్ = చెలువుగఁ బాపపు – బలువును దించెన్ ॥యేసుఁడు॥
3. శిరమున ముండ్లున్ – గరమున మేకులున్ = స్థిరముగ నాటఁగ – బరమును జూపెన్ ॥యేసుఁడు॥
4. పదముల మేకులున్ – జెదరఁగ రక్తము = ఎద నిఁకఁ బ్రేమతో – ముదము నొసంగెన్ ॥యేసుఁడు॥
5. రక్షణ జూపెన్ – దక్షుఁడు నాకున్ = పక్షముతో నిఁక – మోక్షము జూపెన్ ॥యేసుఁడు॥
6. రక్తిగ వేఁడన్ – శక్తి నొసంగెన్ = రక్తము జల్లియు – ముక్తిని జూపెన్ ॥యేసుండు॥
7. గురువును నమ్ముదున్ – భారము వెడలెన్ = ధీరునిఁ జేయుచు –దారిని జూపెన్ ॥యేసుఁడు॥

–మిక్కిలి ఫ్రెడరిక్



## 339 *Sinners Jesus will receive*

1. ఎంత పాపి నైనను
యేసు చేర్చుకొనును
అంచు నీ సువార్తను
అంతటఁ జాటించుఁడి
॥హల్లెలూయ హల్లెలూయ
యెంత పాపి నైనను
యేసు చేర్చుకొనున
టంచుఁ బ్రకటించుఁడి॥

2. మెండుగా క్షమాపణన్
పూర్ణ సమాధానము
నెంత పాపి కైనఁ దా
నిచ్చి చేర్చుకొనును.

3. తన దివ్య సిల్వచేఁ
దీసి పాప శాపమున్
నన్ బవిత్రపర్చెను
నాకు హాయి నిచ్చెను

4. ఘోర పాపి నైనను
నన్నుఁ జేర్చుకొనును
పూర్ణశుద్ధి నిచ్చును
స్వర్గమందుఁ జేర్చును

–ఎర్డ్‌మాన్ న్యూమీస్టర్

అను : అల్లూరి పెదవీరాస్వామి

## 340 *Jesus, keep me near the Cross*

1. సిల్వ చెంత నేసువా
చేర్చి నన్ను నుంచు
కల్వరిన్ స్రవించెడు
కాల్వలో నన్ముంచు.
॥ సిల్వకే సిల్వకే
చెల్లునా విముక్తి
చెల్వ మొప్ప నద్దరిన్
జేర నాకు ముక్తి ॥

2. కంపితాత్ము నంధునై
కానలేక యుండ
సొంపు మీరఁ బ్రోచితి
సూర్యతేజ స్కుండ

3. దేవ గొఱ్ఱె పిల్ల ఈన
దీప్తి నాకుఁ జూపు
నీ వధా ప్రభావముల్
పావనుండ నేర్పు.

4. నే నిరీక్షణంబుతో
నెప్డు వేచి యుందున్
భూ నితాంత వారధిన్
బూని యీది మన్దున్

– ఫ్రాన్సెస్ జేన్‌వేన్ ఆల్స్‌టీన్

అను : ఆల్‌ఫ్రెడ్ త్యాగరాజు సామర్